# కర్నూలు | నంద్యాల వార్త

14 ఫిబ్రవరి , 2025 శుక్రవారం పేజీలు 4


## పేదలకు ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేసిన ఫరూక్**




**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి**

ఆపదలో ఉన్న పేదలకు నేను అండగా ఉన్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదుకోవడం ఆయన మంచి మనసుకు నిదర్శనమని ఎపి న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కొనియాడారు. నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో(రాజ్‌విహార్ టాకీస్‌నందు) గురువారం 15మంది లబ్ధిదారులకు రూ.17లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో వైద్యసేవలు పొందవలసి వచ్చేవారు అజాగ్రత్త వహించరాదని సూచించారు. ప్రమాదాలు జరుగకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదలు ప్రమాదంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నప్పుడు అవసరమైన శస్త్రచికిత ్సకు ఆర్థికస్థోమత మించి వ్యయం చేయాల్సి వచ్చినపుడు తన దృష్టికి తేవాలన్నారు. తాను స్పందించి వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద సొమ్ము అందేందుకు దరఖాస్తు చేయించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. .పేదవారి శస్త్రచికిత్సకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద చెక్కులు స్వీకరించిన వారు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముందస్తు చర్యలు తీసుకోండి..

**: వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడండి**

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో పురపాలక పరిధితో పాటు నందికొట్కూరు మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చూడాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సూచించారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో గురువారం పురపాలక, నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల ఎంపిడిఓలు, అర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ పురపాలక, గ్రామాల్లోగానీ ఎక్కడైనా వేసవిలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి చర్యలు తీసుకుంటే వేసవి గండం నుంచి బయటపడతామో అనే విషయాలపై క్షుణ్ణంగా అలోచించి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పురపాలక విషయంలో నీటి వనరులు ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే నీటి ఎద్దడి సమస్యే రాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బేబి, నందికొట్కూరు మండలాభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శర్మ, అధికారులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మండలంలోని మల్యాల గ్రామంలో ఎన్‌టిఆర్ సృజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకుడు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, బాలమద్దయ్య, మద్దిలేటి, అంజిబాబు, కృష్ణ, దేవా, రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కంపుకొడుతున్న..మురికికాలువలు..!

- మురుగునీటి దుర్గంధంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నంద్యాలమున్సిపాలిటీ





నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్ ప్రధాన మురికికాలువలో గత కొన్ని నెలలుగా మురుగునీరు, చెత్త కాలువలో నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లుతున్నది. కాలువలలో మున్సిపాలిటీ వారు చెత్త తీసి నెలలు కావస్తున్నా తిరిగి తొలగించకపోవడం వల్ల మురుగునీరు ముందుకు ప్రవహించే మార్గం లేక మురుగునీటి కాలువల నుంచి వచ్చే దుర్గంధం ప్రజలకు శాపంగా మారింది. దీంతో ఎలాంటి రోగాలతో అనారోగ్యానికి గురికావలసి వస్తుందోమోనని నంద్యాల ప్రజలు, హోటల్ యజమానులు భయాందోళనలు చెందుతున్నారు. మున్సిపాల్టీ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.

**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి**

బిర్యానీ హోటళ్లు, టీ దుకాణాలు, టిఫిన్ సెంటర్లు పద్మావతినగర్ ఏరియాలో ఉండటంతో హోటళ్ల ముందు మురుగునీటి కాలవలు ఉన్నంతవరకు తమ తలరాతలు ఇంతేనని హోటల్ యజమానులు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన వెదజల్లు తుండటంతో వినియోగదారులు రోగాల బారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండ దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, తదితర వ్యాధులు ఎక్కడ ప్రబలుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురుగునీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతుంది. అస్తవ్యస్తమైన పారిశుద్ధ్యలోపనివారణ, మురుగునీటి కాలువలో చెత్త తీయని కారణంగా అక్కడి హోటల్, వ్యాపా రాలు చేసుకునే యజమానులు మురుగునీటితో సహజీవనం చేస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని హోటల్ యజమానులు వాపోతున్నారు. అధికారులు పారిశుద్ధ్యలోపాన్ని నివారించే అంశంపై దృష్టి సారించలేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అస్తవ్యస్త డ్రైనేజి కారణంగా వెలువడే దుర్గంధాన్ని స్థానికులు, వినియోగదారులు ప్రతినిత్యం భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన కనుచూపుమేరలో కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శమని చెప్పవచ్చు. అధికారులు స్పందించి మురుగునీరు నిల్వలేకుండ చర్యలు తీసుకుని ప్రజలు రోగాల బారిన పడకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## 27గ్రామాల్లో పక్కాగా భూరీసర్వే..!

**- జిల్లా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్**



**చాగలమర్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పరిధిలో 27గ్రామాల్లో భూరీసర్వే పనులను చేపట్టినట్లు నంద్యాల జిల్లా జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్ తెలిపారు. ఆయన మండలంలోని ఆవులపల్లె గ్రామంలో జరుగుతున్న భూరీసర్వే పనులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూరీసర్వే పనులు పక్కాగాజరుగుతున్నాయన్నారు. ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని జనవరి 28నుంచి భూరీసర్వే పనులు చేపట్టామన్నారు. జిల్లాలో ప్రస్తుతం ప్రతి రోజు 20నుంచి 25 మంది రైతులకు చెందిన పొలాల్లో రీసర్వే పనులు చేస్తున్నామన్నారు. రైతుల పొలాలు మూడు బృందాలు రీసర్వే చేస్తున్నాయన్నారు. అందులో ఒక బృందం సర్వే చేసే సర్వేతేదీని సంబంధిత రైతులకు నోటీసుల ద్వారా తెలియజేస్తారన్నారు. మరో బృందం రైతులను పొలాలకు చేర్చి వారి సమక్షంలో రీసర్వే చేస్తారన్నారు. మండలంలోని ఆవులపల్లె గ్రామంలో 1750 ఎకరాల్లో 120 ఎకరాల ప్రభుత్వ భూమి పోగా మిగిలిన 1635 ఎకరాల భూమిని సర్వేచేస్తున్నామన్నారు. అనంతరం చాగలమర్రిలోని తహశీల్దారు కార్యాలయాన్ని జెసి తనిఖీ చేశారు. ఆయన వెంట ఆర్‌డిఓ సల్లావిశ్వనాథ్, తహశీల్దారు రవికుమార్, డిప్యూటీ సర్వేయరు నీలకంఠం, ఆర్ఐ అబ్దుల్‌సత్తార్, మండల సర్వేయరుమద్దులేటి, విఆర్‌ఓలు సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.



## భక్తజన సంద్రం మధ్య..
## డోన్‌లో బాబా ఆలయం..!

**: గుడి ప్రారంభోత్సవానికి పోటెత్తిన భక్తజనసందోహం**

**: హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రముఖ నేతలు**

**: మంత్రి బివి, ఎంఎల్‌ఏలు కోట్ల, కెయి, గౌరులు**







**డోన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

డోన్ పట్టణంలోని జాతీయరహదారి పక్కన కోట్లాది రూపాయలు వెచ్చించి గత 10సంవత్సరాలపాటు అహోరాత్రులు శ్రమించి నిర్మించిన సాయిబాబా దేవాలయం గురువారం వేలాదిమంది భక్త జన సందోహం మధ్య ప్రారంభమైంది. వేకువజామునే కలశపూజలను నిర్వహించి విగ్రహానికి వేద మంత్రోచ్ఛరణల మధ్య జరగిన ఎంతో పవిత్రమైన బాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించేందుకు డోన్ పట్టణంతోపాటు పల్లెలు, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలనుంచి భక్తులు వేలాదిగా పాల్గొనడంతోపాటు ఉమ్మడి కర్నూలుజిల్లాలోని ప్రముఖులు, ఎంఎల్‌ఏలు, పోలీస్ ఉన్నతాధికారులు పెద్దఎత్తున హాజరయ్యారు. తరలివచ్చిన భక్త జనసంద్రంమధ్య బాబు గుడి ప్రారంభోత్సవ కార్యక్రమం కన్నుల పండువలా జరిగింది. దేవాలయ పాలకమండలి ఆహ్వానం మేరకు జిల్లా నలుమూలలనుంచి పలువురు తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం క్రిక్కిరిసిపోయింది. హాజరైన ప్రముఖులందరికి బాబా ఆలయ పాలకమండలి అధ్యక్షులు దర్మారం సుబ్బారెడ్డి ఆద్వర్యంలో కమిటీ సభ్యులు మురళిక్రిష్ణ, ఆలా మల్లికార్జునరెడ్డి, శ్రీరాములు, సిఎం శ్రీనివాసులు, అర్జున్‌రెడ్డి తదితరులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి బిసి జనార్ధనరెడ్డితోపాటు స్థానిక ఎంఎల్‌ఏ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, పాణ్యం ఎంఎల్‌ఏ గౌరు చరితారెడ్డి, పత్తికొండ ఎంఎల్‌ఏ కెయి శ్యాంబాబు, పోలీస్ డిజిపి, మాజీ ఎంఎల్‌ఏ కోట్ల సుజాతమ్మ, గౌరు వెంకటరెడ్డి, ప్రముఖ నాయకులు కెయి ప్రతాప్, కెయి జయన్న, జయసూర్య తదితరులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాలకమండలి ఛైర్మన్ సుబ్బారెడ్డి కుటుంబసభ్యులు పెద్ద నాగిరెడ్డి, చిన్న నాగిరెడ్డి, గౌతం రెడ్డి, భరత్‌రెడ్డి, సాయి భక్తులు సందు నాగరాజు, అడ్వకేట్ మధు, గ్రిల్ ఈశ్వరరెడ్డి, జలదుర్గం క్రిష్ణమూర్తి, గీతా యోగాసన సంఘం సభ్యులు నాగభూషణం రెడ్డి, పుల్లయ్య, పిన్నెర మల్లయ్య తదితరులు సకల సదుపాయాలను భక్తులకు కల్పించారు.

## కూటమి నాయకుల ఆగడాలను తాళలేకున్నాం..: కానాల మహిళలు



**నంద్యాల, ఫిబ్రవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:**

స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఈ విధానం జరగలేదు మేము కన్నేరా చేస్తే మీరు మాడి మసైపోతారు నంద్యాల కూటమి నాయకుల ఆగడాలు నానాటికి మితిమీరి పోతున్నాయని.. నిరుపేద ఇళ్ల స్థలాలపై కన్నీరుగా చేశారని మాకు పట్టాలు ఇచ్చింది మీరు కాదు.. గత ప్రభుత్వం అంటూ వారు పొందిన పట్టాలను చూపిస్తూ మంచి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. మేము కన్నెర్ర చేస్తే మీరు మాడి మసైపోతారని గతంలో 2019 లో పట్టిన గతే మళ్లీ పునరావృతం అవుతుందని శాపనార్థాలు పెడుతూ ధర్నా చేపట్టారు. నంద్యాల మండలంలోనీ కానాల గ్రామంలో ఇళ్ల పట్టాల పై కూటమి నాయకులు నిత్యం దౌర్జన్యం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మా స్థలాలను మాకే కేటాయించాలంటూ మంత్రి పరువు కార్యాలయం ముందు ధర్నాది గారు. కానాల గ్రామంలో గత ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన పట్టాలను అధికారుల అండతో కూటమి నాయకులు దౌర్జన్యం గా ఆక్రమిస్తున్నారంటూ లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. నవదీపమంటూ మాకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రము అందజేసి మాకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. జగనన్న కాలనీలో నిర్మించుకుంటున్న ఇండ్లను కూడా కూటమి నాయకుల అండతో అధికారులు అడ్డుకోకపోవడం మంచిది కానీ మేము కన్య చేస్తే కూటమి నాయకులు 2019 లో పట్టిన గతే పడుతుంది అంటున్నారు. ఎప్పుడూ జరగని విధంగా ప్రభుత్వము వచ్చి సంవత్సరం గడవకముందే కూటమి నాయకుల దౌర్జన్యాలు అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని కానాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మంత్రి వారితో మాట్లాడటం జరిగింది

## జాతీయ రహదారి పనులను ఆకస్మికంగాతనీకి చేసిన రోడ్డు భవనాల శాఖ మంత్రి

**నంద్యాల, పిబ్రవరి 13, ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల జిల్లా పాణ్యం వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనునలు రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి ఆకస్మికరంగా తనికీ చేశారు. పాణ్యం సమీపములోతమ్మరాజుపల్లె వద్ద చేపట్టుతున్న జాతీయ రహదారి పనులను గురువారము రాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతులు శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ నాణ్యత పాటించాలని దానికి ఎక్కడ రాజీ పడవద్దని చెప్పారు. ముఖ్యంగా రహదారి పనులు త్వరిత తగిన పూర్తి చేయాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మనము జవాబుదారిగా వ్యవహరించాలని చెప్పారు. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వాహనాదారులకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

## రెచ్చిపోతున్న.. కాల్‌మణి కేట్‌గాళ్లు..!?

**: పుల్ రిజిస్ట్రేషన్ పేరులతో పేదవారి ఇళ్ళు, స్థలాలు ఎద్దేచ్చగా అక్రమాలు**

**: ఆత్మకూరు పట్టణంలో జరిగే దౌర్జన్యాలు, అక్రమాలు అరికట్టేది ఎవరు**

**: ఎలాంటి నోటిసులు ఇవ్వకుండానే అక్రమంగా ఇంట్లోకి జోరబడ్డా కాల్‌మణి గాళ్లు**

**: పసిపిల్ల వాడిని స్టేషన్‌లో వేలం వేసిన చరిత్ర ఆ స్టేషన్‌కు దక్కింది**



పేదరికంలో నలుగుతున్న.. కుటుంబాల అవసరాల నిమిత్తం ఆస్తులు తాకట్టు పెట్టించుకుని ..బెదిరింపులకు పాల్పడుతున్నారు ..! ఒకవైపు కోట్ల రూపాయాలు కుచ్చుటోపి పెట్టి వెళ్తూన్న నేపథ్యంలో మరో వైపు కాల్‌మణి పేరుతో దందాలు అధికంగా చేస్తున్న పట్టించుకునే నాదుడే కరవైయ్యాడని... గత రెండు వారాల క్రితం ఆత్మకూరు ఓ కాల్‌మణి కేసు వ్యవహారం దుమ్ము దూమారం లేస్తుంది.

**ఆత్మకూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:**

ఓ మైనార్టీ మహిళ తన ఇంటిని పుల్ రిజిస్ట్రేషన్ చేయించి ప్రతి నెల వడ్డి చెల్లించుకుంటూ వస్తున్న క్రమంలో డబ్బులు ఇచ్చిన ఓ మహిళ ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఈ సిన్ అంతా కాస్తా రివర్సుగా మారిందని చెప్పవచ్చు. నేరాలను దౌర్జన్యాలను అక్రమాలను అరికడతామని పోలీసులు ఎంతో గొప్పగా చెబుకుంటూ ఉంటారు. పేదరికంలో నలుగుతున్న కుటుంబాలను ఆసరగా తీసుకోని వారి స్థిర ఆస్థులను తాకట్టు పెట్టుకోని వడ్డికి ప్రతి వడ్డీ వసూలు చేసుకుంటూ చిరవకు సమయం ముగిసిన ఆ కుటుంబానికి ఎలాంటి సమాచారం లీగల్ నోటిష్‌లు ఇవ్వకుండానే దౌర్జన్యంగా ఇళ్ళ దగ్గరకు వెళ్లి ఎవరు లేని సమయంలో ఇంట్లోకి చొరబడి ఇష్టారాజ్యంగా కాల్‌మణి కేటుగాళ్లు వ్యవహరిస్తున్న తీరుపై కొందరు పట్టణ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయమని పోలీసు స్టేషన్‌కు వెళ్లితే ఆ మహిళను నోటికి వచ్చిన్నట్లు దుర్బాషాలాడిన సంఘటనలు ఉన్నాయని బహిరంగంగానే చెబుతుంది. కాల్‌మణి కేట్‌గాళ్లకు ఇచ్చిన విలువ కూడా సామాన్యమైన మహిళలకు ఇవ్వడం లేదని ఆ మహిళ జిల్లా ఎస్పీ స్థాయి అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసింది. అయితే న్యాయం చేస్తానని స్టేషన్‌కు పిలిపించి ఆ మహిళతో మాట్లాడిన్నటు పోటోలు తీసుకోని ఉన్నత పోలీసు అధికారులకు తప్పుడు సమాచారం చేరవేసే విదంగా పోలీసు స్టేషన్‌లో సివిల్ పంచాయతీలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉంటే ఎంతో మంది న్యాయం చేయాలని పోలీసు స్టేషన్‌కు వెళ్లితే కొందరు మద్య దళారుల నుంచి సివిల్ పంచాయతీలలో పోలీసులను అడ్డంపెట్టుకోని అక్రమ వసూలు చేస్తున్నట్లు అధికంగా ఆరోపణలు వినిపిస్తునా ్నయి. ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న కాల్‌మణి కేటుగాళ్లకే పోలీసుల సేవలు అధికంగా ఉన్నాయని చెప్పవచ్చు.



పైల్‌పోటో

**అయ్యోపాపం ఆ పోలీసు స్టేషన్‌లో పసివాడిని వేలం వేసిన చరిత్ర...?**

పసిపిలవాడు అని కనికరం లేకుండానే అయ్యో పాపం అంటూ ఆ పిల్లవాడిని తమ బందువుల ముందర ఆపోలీసు స్టేషన్‌లో...


• వివరాలు 2లో


## చౌడమ్మ జాతరలో గ్రామీణ క్రీడలు .. అదరహో..!

**- అలరించిన పొట్టేళ్ల పందెం పోటీలు**

**కోడుమూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**





గత మూడేళ్ల కింద జరిగిన క్రీడా సంబరాలు నేడు ఇక్కడ జరుగుతున్న గ్రామీణ క్రీడలు మళ్లీ అబ్బురపరుస్తున్నాయి. కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా స్థానిక ప్రజల సహాయ సహకారాలతో క్రీడా స్టీరింగ్ కమిటి వారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సాగుతున్న గ్రామీణ క్రీడల సంబరాలు అదరహో అనిపిస్తున్నాయి. గత రెండు దశాబ్దాకాలంగా నిల్చి పోయిన వాలీబాల్ పోటీలను ఈ ఏడాది నుంచి మళ్లీ పున: ప్రారంభం కావడం ఇక్కడి క్రీడాకారులకు,స్థానిక ప్రజలకు ఎంతో ఉత్సాహానిస్తున్నాయి. ఈ క్రీడలల్లో భాగంగా గురువారం ఉదయం స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర గోనె సంచులను కొట్టుకొని పరుగెత్తడం వంటి పోటీలు ప్రారంభమయ్యాయి. అదే విధంగా మధ్యాహ్నం పట్టణ పోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వారి ప్రొత్సాహంతో నిర్వహించిన పోటేళ్ల పోటీ పడే పందెం పోటీలను చూపరులను ఎంతగానో అకర్షించాయి. ఈ పోటీలను తిలకించేందుకు పట్టణ ప్రజలు భారీగా తరలొచ్చి పోటేళ్ల ఢీకొట్టే పందెంను చూసి వారి ఆనందత్సోవాలకు అవధుల్లేవనే చెప్పాలి. ఈ పోటీలల్లో మొదటి స్థానంగా ఎర్రబాడు, రెండవ స్థానం ముడుములగుర్తి, మూడవ స్థానం వెంకటగిరి గ్రామాలకు చెందిన పొట్టేళ్లు గెలుపొందాయి. అదే విధంగా స్థానిక ఆర్యవైశ్యుల సంఘం ప్రొత్సాహంతో రుచి తిండి వీరుల పోటీలు కూడా ఎంతో అలరించాయి. ఈ పోటీలల్లో పాల్గొనేందుకు యువత పోటీ పడ్డారు. అనంతరం జిల్లా స్థాయి కబాడీ పోటీలతో పాటు, జిల్లా స్థాయిలో మహిళలకు,పురుషులకు వేరు వేరుగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. రెండు రోజుల పాటు ఇక్కడ నిర్వహించిన గ్రామీణ క్రీడలల్లో పాల్గొని విజేతలైన క్రీడాకారులు సంబరాలు చేసుకున్నారు. స్టీరింగ్ కమిటి నిర్వాహకులు నర్రా నాగేశ్వరరావు, ఎం.ప్రభాకర్, బలరామ్, దయాకర్, ఫోటో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు రాజు, బుజ్జి, నర ్సప్ప, శెట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

**14న నిర్వహించే క్రీడలు ఇవే :** గ్రామీణ క్రీడలల్లో చివిరి ఘటంగా జరిగే క్రీడలను చూపరులకు మరింత ఉత్సాహాలను ఇవ్వానున్నాయి. 14న ఉదయం స్థానిక తేరుబజారులో ముగ్గుల పోటీలు, ఆ తరువాత తప్పెట పోటీలు, జిల్లా ఆర్యవైశ్యం సంఘం ప్రధాన కార్యదర్శి లింగం బాలక్రిష్ణయ్య ప్రొత్సాహంతో మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించనున్నారు, అలాగే సాయంత్రం ముద్దుల పాట పోటీలతో పాటు రాత్రి డాన్స్..డాన్స్ పోటీలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాలతో గ్రామీణ క్రీడలు ముగియనున్నాయి.

# రక్షణ కంచలేని.. ట్రాన్స్‌ఫార్మర్..!

## - విద్యార్థులకు మరియు రైతులకు పొంచి ఉన్న ప్రమాదం
## - భయం గుప్పెట్లో కాలనీవాసులు అటుగా వెళ్లే పాదాచారులు

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్‌తో విదా ్యర్థులకు మరియు అటుగా వెలుతున్న రైతులకు ప్రమాదం పొంచి ఉంది. వివరాల్లోకి వెళితే ఆలూరులో కాస్మొటిక్ క్లబ్ వెనుక భాగంలో రక్షణ లేకుండా ఒక ట్రాన్స్‌ఫార మ్మర్ ఉండడంతో ఆ ఏరియాలో ఉదయం పూట ఎద్దుల బండ్ల మీద రైతులు, కూలీలతోపాటు విద్యార్థులు వెలుతుంటారు. అంతేకాకుండా ప్రతి గురువారం వారపు సంత అదే ఏరియాలో ఉండడంతో అదే రస్తాలో చుట్టుపక్కల ఉండే రైతులు, వా ్యపారస్తులు నడుచుకుంటూ వెలుతుంటారు. అంతేకాక బుధవారం రోజున అటువైపు ఎదురెదురుగా ఆటోలు వస్తే ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనని భయం గుప్పెట్లో ఆ రహదారిలో ప్రయాణించాల్సి వస్తుంది. అయితే కొంత మంది రైతులు ఎద్దుల బండ్ల మీద వెళ్లే సమయంలోన కరెంట్ ఓవర్ లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ ఎగిరిపోయే సమయంలో వచ్చే ఆ శబ్దానికి ఎద్దులు బెదిరిపోయి పక్కన ఉండే కాలువల్లోకి వెళ్లిన సందర్భాలు చాలా ఉన్నాయని రైతులు ఆందోళన వ ్యక్తం చేస్తున్నారు. కాలువల్లోకి కాకుండా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు ఎద్దులు లాక్కుపోతే ఎద్దులతోపాటు మా ప్రాణాలు కూడా పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.




అయితే ఇంత రద్దీగా ఉండే ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి కంచ ఏర్పాటు చేయకపోవడం పట్ల విద్యుత్ శాఖ అధికారులు పట్టిపట్టనట్లు ఉండడం పై అక్కడ ఉండే ప్రజలు మండిపడుతున్నారు. విదు ్యత్ శాఖ అధికారులు స్పందించి అక్కడి నుండి ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించడమా లేక కంచ ఏర్పాటు చేయడం లాంటివి చేయాలని అక్కడ ఉండే కాలనీవాసులతోపాటు అటుగా వెళ్లే విద్యార్థులు, సంతమార్కెట్‌లో వ్యాపారాలు నిర్వహించే వా ్యపాస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రెచ్చిపోతున్న.. కాల్‌మణి కేట్‌గాళ్లు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** క్రింద పడుకోపెట్టి.. వేలం వేసిన చరిత్ర ఆ పోలీసు స్టేషన్‌కే దక్కిందని చెప్పవచ్చు. అసలు ఎందుకు ఈ పిల్లవాడ్ని వేలం వేయాల్సి వచ్చింది వెలుగోడు పట్టణంలో నివాసం ఉంటున్న ఓ మైనార్టీ మహిళ మనస్థాపంకు గురై మృతి చెందిన సంఘటన అందరికి తెలసింది. దాని జీర్ణించుకోలేని ఆమె భర్త రోడ్డుపై కుటుంబాని వదలి వేసి వెళ్లిపోయాడు. ఆ పసిపిల్లవాడి ఆలన, పాలన చూసేవారు కరువు కావడంతో ఎట్టకేలకు పోలీసులను బందువుల ద్వారా సంప్రదించారు. అయితే ఆ పోలీసు స్టేషన్‌లో ఆ పిల్లవాడ్ని వేలం వేసి తీసుకెళ్లిన్నట్లు ప్రజలో గుసగుసలు వినిపిస్తున్నాయి. చరిత్రలో ఎన్నడు జరగని విదంగా ఈ పోలీసు స్టేషన్‌లో పిల్లవాడ్ని ఎలా వేలం వేశారు అనే విషయం ఉన్నతాధికారులకు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు నిఘా వర్గాలు మౌనం పాటించడంలో అర్థం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులపై మహిళలు అని చూడకుండా దుర్భాషాలాడుతూ మాట్లాడుతున్న పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనే విషయం వేచి చూద్దాం.

**ఈ విషయంపై ఆత్మకూరు అర్బన్ సిఐ రామును ప్రభాతవార్త వివరణ కోరగా...**



ఆత్మకూరు పట్టణంలో కాల్‌మణి కేటుగాళ్ల విషయం మా దృష్టికి రాలేదని వివరించారు. పట్టణంలో అన్ని విదాలుగా పరిశీలన చేస్తే ఎక్కువగా బెదరింపులతో కాల్‌మణి కేటుగాళ్లు రెచ్చిపోతున్నారని గురువారం ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.. అర్ధరాత్రి ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో రౌడిషీటర్లు, ఆకతాయిలు పై దృష్టి సారిస్తూ అధికంగా పట్టణ ప్రజలకు అన్ని విదాలుగా పోలీసు సేవలు అందించే విదంగా ముందుంటామని వివరించారు.

## స్త్రీ జాతి ఆణిముత్యం సరోజినీ నాయుడు



**కర్నూలు విద్య, ఫి బ్రవరి 13, ప్రభాతవార్తః** స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని మహిళకు ఆర్థిక, రాజకీయ విద్యాపరంగా సమాన హక్కులు ఉండాలని నొక్కిచెప్పిన స్త్రీజాతి ఆణిముత్యం సరోజినాయుడు అని క్లస్టర్‌యూనివర్శిటి వీసీ ఆచార్య డివిఆర్ సాయిగోపాల్ పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్శిటిలో సరోజి నాయుడు జయంతి జాతీయ మహిళా దినోత ్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి వీసీ, సాయిగోపాల్, రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు, క్లస్టర్ యూనివర్శిటి డీన్‌లు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈసందర ్భంగా వీసీ మాట్లాడుతూ స్త్రీ అంటే అబల కాదని ఒక శక్తి అని నిరూపించిన వారిలో మొదటగా సరోజి నాయుడని గుర్తుంచుకోవాలన్నారు. రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు రాణించాలని ఆ దిశగా అనాటి ప్రభుత్వాలను, నాయకులు ఒప్పించి వారి అభ్యున్నతికి కృషిచేసిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో డీన్ అఫ్ ఎగ్జామినేషన్స్ నాగరాజు శెట్టి, డా.కే బాలసుబ్రమణ్యం, అధ్యాపకులు మహబూబ్ బాషా, మహమ్మద్ వాహిద్, ఫామీదబేగం, సవిత,చక్ర, అరుణ కుమారి, స్వప్న, బి అనుషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ఎన్‌సిడి 3.0 కార్యక్రమం

**కర్నూలు హాస్పిటల్, ఫి బ్రవరి 13, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్‌సిడి 3.0 స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభించిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ అన్నారు. గురవారం పట్టణం నందు యూపిహెచ్‌సి రోజా-1 నందలి 123, 125 సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఎన్ సి డి 3.0 సర్వేను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.శాంతి కళ తనిఖీ చేశారు.



ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత ్సరాల వయసుపైబడిన వారందరికి రోజుకు 40 మంది చొప్పున స్టాఫ్ నర్సు, ఎఎన్‌ఎం, ఆశాలు కలిసిన బృందం గృహసర్వే నిర్వహించి త్వరితగతిన పూర్తిచేయాలని అదేశించారు. ఆ వివరాలను ఎన్‌సిడి 3.0 నందు అప్లోడ్ చేయాలని తెలిపారు. ముఖ్యంగా మౌఖిక, రొమ్ము మరియు సర్వికల్ క్యాన్సర్లతో పాటు హైపవర్ టెన్షన్ (బిపి) మరియు డయాబెటిస్ (షుగర్) హిమోగ్లోబిన్ పరీక్షల కొరకు స్కీనింగ్ చేస్తారని తెలిపారు. అనుమానిత కేసులను ప్రాధమిక, పట్టణ ఆరోగ్యకేంద్ర మెడికల్ అఫీసర్‌కు పంపిస్తారన్నారు. కార్యక్రమంలో డిఐఓ డా.నాగప్రసాద్ బాబు, డిపిఎంఓ డా.ఉమా, డెమో శ్రీనివాసులు వైద్యాధికారులు ఫాతిమా, డా.నందిని, డిప్యూటి డెమో డా.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాకిపని కార్మికులకు జీతాల బకాయిలను చెల్లించాలి

**ప్యాపిలి పిబ్రవరి13ప్రభాతవార్త:** గ్రామాలలో పాకిపని చేస్తున్న కార్మికుల జీతాల బకాయిలను చెల్లించాలని బిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ డిమాండ్ చేశారు. పాకి పని కార్మికులకు సక్రమంగా ప్రతినెల జీతాలను చెల్లించాలని కోరుతూ గురువారం ఎమ్పీడివోకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మురికికాలువల్లోని



మురికిని, చెత్తచెదారాలను తీసివేస్తూ శుభ్రం చేస్తున్న కార్మికులకు జీతాలను చెల్లించకుండ నిర్లక్ష్యం చేసు ్తన్నారని ఆరోపించారు. వెంగళాంపల్లె గ్రామంలో సంవత్సరం పని చేసిన కార్మికులకు మూడు నెలల జీతాలను ఇచ్చి మిగిలిన నెలలకు జీతాలను ఇవ్వకుండ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శింఆరు. కార్మికుల జీతాలను చెల్లించడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామాలలోని కార్మికుల పక్షాన అందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పాకి పని కారి ్మకులకు బకాయిలున్న జీతాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఉత్సవమూర్తులకు ఘనస్వాగతం

**రుద్రవరం, ఫి బ్రవరి 13, ప్రభాతవార్తః** పార్వేట మహోత ్సవంలో భాగంగా మండలంలో రెండవ విడత పార్వేట చేసేందుకు వస్తున ్న ఉత్స వమూర్తులకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఆళ్లగడ్డ మండలంలోని జంబులదిన్నె గ్రామంలో భక్తులతో పూజలు అందుకున్న శ్రీ జ్వాలా నరసింహాస్వామి, ప్రహ్లాదవరదస్వాములు కొలువుదీరిన పార్వేట పల్లకీ గురువారం రాత్రి మందలూరు గ్రామానికి చేరుకుంది. గ్రామ సమీపంలోకి పార్వేట పల్లకీ రాగానే గ్రామ సర్పంచ్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మేళ తాళాలతో పల్లకీకి ఎదురేగి ఉత్స వమూర్తులకు ప్రతే ్యక పూజలు నిర్వహించి గ్రామంలోకి ఘనంగా ఆహ్వానించారు. పార్వేట పల్లకీ గ్రామంలోకి చేరుకోగానే గ్రామంలో కోలాహాలంగా ప్రతి ఇంటా పండుగవాతావరణం నెలకొంది.



## కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**పత్తికొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**

ప్రభుత్వం పత్తికొండ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి సురేంద్ర కుమార్, రాజసాహెబ్ డిమాండ్ చేశారు. గురువారం తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు అమ్ముకునేందుకు,గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## అడవికి నిప్పు-మానవాళికి ముప్పు

**- కర్నూలు ఎఫ్.ఆర్.ఓ జి.విజయకుమార్**

**- రామళ్లకోట హైస్కూల్ విద్యార్థులకు అడవుల సంరక్షణపై అవగాహన,ర్యాలీ..**

**వెల్దుర్తి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త**



అడవికి నిప్పు పెట్టడంతో మానవాళికి ముప్పు కలుగుతుందని కర్నూలు ఫారెస్టు రేంజర్ (ఎఫ్.ఆర్.ఓ) జి.విజయకుమార్ అన్నారు. మండలంలోని రామళ్లకోట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం బజారు అధ్యక్షతన గురువారం అడవుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు ఫారెస్టు రేంజర్ జి.విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ్ర నుండి అడవిని కాపాడుట,పర్యావరణ పరిరక్షణ,ప్రకృతి సమతౌల్యత,అటవీ చటాటలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా వన్యప్రాణుల సంరక్షణ చట్టం గురించి విద్యార్థులకు వివరించారు.అడవిలో నిప్పు రగిలించు పదార్థములు తీసుకొని వెళ్లుట నేరమన్నారు.అడవిలో పంటలు చేయుట,అగ్గిపెట్టెలు తీసుకొని పోవుట నేరమని ఆయన అన్నారు.పశువులు,గొర్రెల కాపర్లు అడవిలో ఎండుగడ్డిని తగులబెట్టడం.అడవి ఉత్పత్తుల సేకరణకోసం నిప్పుపెట్టుట పెద్ద నేరమన్నారు.అడవి భూములు ఆక్రమించడం,అడవి జంతువులను చంపడం,అడవి భూములు ఆక్రమించడం,అడవి సంపదను దోచుకోవడం నేరమన్నారు.మన అడవులను మనం కాపాడుకుందాం,పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని అవి చెట్లు అయి ్య మనకు స్వచ్ఛమైన ఆక్సి జన్‌ను ఉచితంగా మనకు అందిస్తాయన్నారు.కరోనా సమయంలో మనమందరం ఆక్సి జన్‌కోసం ఎంత ఖర్చు చేశామో మనకందరికి తెలుసుకదా అన్నారు.ప్రకృతి,అడవుల వల్ల ఉచితంగా ఆక్సి జన్ మనకు వస్తుందన్నారు.అనంతరం హైస్కూల్ నుంచి అటవీశాఖ అధికారులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అడవులను రక్షిద్దాం,వన్యప్రాణులను కాపాడుకుందామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఫారెస్టు రేంజర్ జి.విజయకుమార్‌తో డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ ఓబులేషు,హైస్కూల్ హెచ్‌ఎం కె.బజారు,రామళ్లకోట,యాపర్లపాడు,వెల్దుర్తి ఫారెస్టు బీట్‌ఆఫీసర్లు టి.శకుంతలమ్మ,ఆర్.రేణుక,పి.రామచంద్రుడు,ఉపాధ్యాయులు,సిబ్బంది,పాఠశాల విద్యార్థులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

## శ్రీశైలంలో పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి13,ప్రబాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో పారిశుధ్య కార్యక్రమానికై క్షేత్రపరిదిని 6జోన్లు మరియు 11 సెక్టార్లుగా,66 ప్రదేశాలుగా విభజన చేసి గురువారంనాడు పారిశుధ్య స్వచ్ఛసేవా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మాన్ని ముందుగా గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు స్వచ్ఛసేవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పలు ప్రధాన రహదారులు ఆలయమాడవీధులు,గంగాధరమండపం నుంచి



తూర్పువైపు,దక్షనం వైపు గల ప్రాంతాల్లో మొత్తం 66 ప్రదేశాలల్లో స్వచ్ఛసేవా కార్యక్రమం చేసారు.ఈ సందర్బంగా ఈఓ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛశ్రీశైలం కార్యక్రమంలో భాగంగా ప్రతి గురువారం కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాస్థానం పలువురు అధికారులు,శివసేవకులు తదితరులు పాల్గోన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలపై డ్రోన్‌తో ప్రత్యేక నిఘా

**కొత్తపల్లె, ఫి బ్రవరి 13, ప్రభాతవార్తః** అసాంఘీక కార్యకలాపాలపై డ్రోన్లతో ప్రతే ్యక నిఘా ఏర్పాటు చేశామని కొత్తపల్లె ఎస్ఐ ఎం కేశవ అన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ శివారులో బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాలతో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాల మేరకు మండలం శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలతో



నియంత్రణకు పోలీస్ యంత్రాంగం పకడ్బందిగా చర్యలు చేపట్టిందన్నారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతర అసాంఘీక కార్య క్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కేదారేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట

**వెల్దుర్తి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మివెంకటేశ్వరసదు ్గరు సాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో గత 3 రోజులుగా నూతనంగా నిర్మించిన శ్రీ కేదారేశ్వరస్వామి,అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట పూజలు ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున వేదపండితుల మం త్రోచ్చరణలతో జరిపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం యంత్ర ప్రతిష్ట,పూర్ణాహుతి, కార్యక్రమాలు చేశారు.అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార ్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మగుండంలో నూతన విద్యుత్‌లైన్ ఏర్పాటు

**వెల్దుర్తి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని శైవక్షేత్రమైన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో రానున్న శివరాత్రి ఉత్స వాల సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులు,సిబ్బంది నూతన విద్యుత్‌లైన్‌ను వేసు ్తన్నారు.లైన్ఇన్‌స్పెక్టర్,లైన్‌మెన్‌లు దగ్గరుండి విద్యుత్ కాంట్రాక్ట్ సిబ్బందితో కలిసి స్తంభాలు వేయించి,లైన్‌ను లాగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లో ఓల్టేజి సమస్యలు లేకుండా ఉత్స వాల్లో ఎలాంటి విద్యుత్‌పరమైన ఇబ్బందులు కలుగకుండా ఈ పనులు చేస్తున్నామన్నారు.

## అనుమతిల్లేకుండా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

**గూడూరు,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన గూడూరు పరిధిలోని వ్యవసాయ భూములల్లో అనుమతిల్లేకుండా వేస్తున్న కరెంట్ స్థంబాల ఏర్పాటుపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు గూడూరుకు చెందిన బుజ్జన్న,కురువ శేఖర్,కురువ గోపాల్ అనే రైతులు తమ పొలాల్లో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేస్తోందని, వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని



కోరుతూ గూడూరు తాహాశీల్దార్ కె.రామాంజినేయులుకు వినతి పత్రంను అందజేశారు. తమకు తెలియకుండా స్థంబాల ఏర్పాటుకు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు స్పందించిన తాహాశీల్దార్ రైతులు అనుమతి ల్లేకుండా వేసిన విద్యుత్ స్థంబాలను తొలగిస్తామని, అంతే గాక వాటిపై సర్వే కూడా చేయిస్తామని హామిచ్చారు.

## అన్నదమ్ముల్లా దేవర ఉత్సవాలు జరుపుకోవాలి

**మంత్రాలయం,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఈనెల 18,19వ తారీఖుల్లో జరిగే బంగారమ్మ,దేవమ్మల దేవర ఉత ్సవాలను గ్రామప్రజలు అన్నదమ్ముల్లా జరుపుకోవాలని మంత్రాలయం సిఐ రామాంజులు అన్నారు.గురువారం గ్రామంలోని ప్రజలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఈ ఉత ్సవాలు జరుపుకోవాలన్నారు. ఎవరు కూడా గొడవల జోలికి పోవద్దన్నారు.ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. డ్రోన్,సిసి కెమెరాలతో నిఘా ఉంచుతామన్నారు.ఏవైనా సమస్యలుంటే మా దృష్టికి తెలియజేయాల న్నారు.ఎస్ఐ విజయ్‌కుమార్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా గరుసును తరలిస్తే చర్యలు తప్పవు

**- తహసీల్దార్ గోవింద్ సింగ్**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో అగ్రహారం కొండల్లో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 16 ఎకరాల విస్తీర్ణంలో మట్టి తరలింపు పై నిషేధం విధించినట్లు తహసీల్దార్ గోవింద్ సింగ్ తెలిపారు. కొద్ది రోజుల క్రితం ప్రభాతవార్తలో ఆలూరులో అక్రమంగా గ్రావెల్ మాఫియా శీర్షికన వార్త ప్రచురితమైన విషయం విధితమే. ఈ మేరకు తహసీల్దార్ గోవింద్ సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి గరుసు మట్టి తరలించాలంటే మైనర్ ఇరిగేషన్ శాఖ అనుమతి



తీసుకోవాలని అలా కాకుండా అక్రమంగా గరుసు మట్టిని ఎవరైనా తరలిస్తే వారి పై కేసులు నమోదుచేసి జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే ఆ ప్రాంతంలో గురువారం రెవెనూ ్య సిబ్బంది ఆర్ఐ బసవన్న గౌడ్, వీఆర్వో అమర్‌నాథరెడ్డి, రవి కుమార్‌లచే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు.

## బండలాగుడు పోటీల్లో విజేత రాయవరం వృషబాలు

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త**

మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో తాతలాలుస్వామి ఉరుసు ఉత్స వాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు ఎద్దుల పందెం పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి ఎద్దులు 5629.5 మీటర్లు లాగి మొదటి స్థానంలో నిలిచాయి..రెండవ స్థానంలో పాణ్యం మండలం తిన్నాపురం గ్రామానికి చెందిన బిజ్జమ్మ గారి వెంకట క్రిష్ణయ్య ఎద్దులు



నిలిచాయి.మూడవస్థానంలో కర్నూలు దగ్గర బి.తాండ్రపాడుకు చెందిన చిన్న రత్నం ఎద్దులు నిలిచాయి.నాలుగవస్థానంలో పాణ్యం మండలం సుబ్రమణ్యం కొత్తూరు గ్రామానికి చెందిన బీరంసుబ్రమణ్యంరెడ్డి ఎద్దులు నిలిచాయి.ఐదవస్థానంలో మిడుతూరు మండలం గ్రామానికి చెందిన సాయివర్దన్ ఎద్దులు నిలిచాయి.వీరికి రూ50వేలు,30వేలు, 20వేలు,10వేలు, 5వేలు బహుమతులు గ్రామపెద్దలు ఉత్సవ కమీటీ సభ్యులు అందజేశా రు.ఈ ఉత్స వాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా క్రిష్ణ గిరి యస్.ఐ మల్లికార్జున తన సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**- నిరసన తెలిపిన వ్యాపాస్తులు**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో ఆర్‌డబ్ల్యూ ఎస్ కార్యాలయం వద్ద నేషనల్ హైవే 167 నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆ ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించుకునే వ్యాపారస్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ మేరకు గురువారం వ్యాపారస్తులు




ఏఐటీయుసీతో కలిసి అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వరకు నిరసన రా ్యలీ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు, వాహనదారులు మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణ పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో ఈ ప్రాంతంలో వాహనాలు వెళ్లే సమయంలో విపరీతంగా దుమ్ము, ధూళితో వాహనదారులు, ఆ ప్రాంతంలో వ్యాపారాలు, హోటళ్లు నిర్వహించుకునే నిర్వాహకులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. అలాగే వాహనాలు వెళ్లిన సమయంలో వచ్చే దుమ్ము, ధూళితో కొనుగోలు చేసేందుకు, టిఫిన్లు చేసేందుకు వినియోగదారులు రావడంలేదని దీంతో వ్యాపారాలు నష్టపోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ఇప్పటికైనా స్తానికులు, జిల్లా అధికారులు స్పందించి అర్ధాంతరంగా నిలిచిపోయిన నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, రంగన్న, వ్యాపారస్తులు రవి, శ్రీనివాసులు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంకు లక్ష విస్తరాకులు అందజేత



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి13,ప్రభాతవార్త**

శ్రీశైలంలో వైభవంగా జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు భక్తుల అన్నదాన వితరణకు శ్రీభ్రమరాంబికాసేవాసమితి చీరాల వారిచే వార్షిక లక్ష విస్తరాకులను శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాధికారి ఎం.శ్రీనివాసరావు సమక్షంలో అన్నపూర్ణ భవనం వద్ద అందజేసారు.ఈ విస్తరాకుల సమర్పణలో స్వచ్ఛందంగా 600 మంది సేవకులు వీటిలో సహకారం అందజేసారు.ఈ విస్తరాకులు దాదాపు రూ.3.5లక్షల విలువగల అకులను అందజేయడం జరిగింది.అదే విధంగా అమ్మవారికి శ్రీలలితీ సహ స్రనామాలతో ఎంబ్రయిండింగ్‌తో లిఖించిబడిన పట్టుచీరను,మరియు స్వామివారికి అష్టోత్తరము,శ్రీభ్రమరాంబికా అష్టోత్తరము,లింగాష్టకము,అర్ధనారీశ్వర స్తోత్రము ఎంబ్రాయిడింగుతో లిఖించబడిన పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది.అమ్మవారికి వివిద రకాల అలంకార వస్తువులు యాలుకలజడ,గవ్వలజడ,అలంకార వస్తువులను అందజేయడం జరిగింది.ఈ సమర్పణలో సేవకుల భజన కోలాటంలో మాడవీధులలో శివపంచక్షరినామ స్వరములతో ఊరేగింపుగా వెళ్లి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఈఓ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవభావంతో,ఎంతో భక్తి భావంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు.శ్రీభ్రమరాంబికసేవసమితి చీరాల వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు,కార్యదర్శి,సేవసహాయకులు ఎం.ఎస్.శేఖర్,ఎ.శ్రీనివాసకుమార్, బి.వి.ప్రసాద్, ఆర్.ఎస్.శర్మ, విజయలక్ష్మి, గురవయ్య,చిట్టికుమారి, కామాక్షి,సునిత,జ్యోతి,మాదవి,తదితర సేవసహాయకులు,సభ్యులు పాల్గోన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమం పరుగులు

**పత్తికొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఎనిమిది నెలల కాల వ్యవధిలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి తెలిపారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ప్రజల అకాంక్షలకు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం



రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ సంక్షేమాన్ని ప్రజలకు అంధిస్తూ ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత అనిపించుకుంటుందన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పించన్‌ను రూ.4 వేలకు పెంచిందని, ఉచితంగా మూడు సిలెండర్లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం నవరత్నాలు అమలు చేసేందుకు సంవత్స రాలు పట్టిందని వారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, జగన్‌మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని వారు తెలిపారు.

## బాలికలు క్రీడల్లో రాణించాలి

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**- ఇల్లూరు కొత్తపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినిలకు క్రీడా దుస్తులు పంపిణీ**

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బాలికలు క్రీడల్లో రాణించాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు బనగానపల్లె మండల పరిధిలోని ఇల్లూరుకొత్తపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినిలకు బీసీ రాజారెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. జనవరి 26వ తేది గణతంత్ర దినోత్స వ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బీసీ రాజారెడ్డిని సదరు విద్యార్థినిలు కలిసి తమకు క్రీడా దుస్తులు కావాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన బీసీ రాజారెడ్డి వారికి క్రీడా దుస్తులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే గురువారం తమ సొంత నిధులు రూ.15వేలు వెచ్చించి విద్యార్థినిలకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసమే కాకుండా శారీరక ధృఢత్వం కూడా లభిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం చాలా మంది విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నా వారికి సరైన ప్రోత్సా హంలేక వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి తగిన ప్రోత్సా హం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి ఆధునిక యుగంలో చాలా మంది సెల్‌ఫోన్లకు, టీవీలకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారని వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా దినపత్రికలు చదవడం, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కుమార్‌బాబు, రామచంద్రారెడ్డి, సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేంద్రారెడ్డి, విదా ్య కమిటీ చైర్మన్ మహేంద్ర, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నరేంద్రమోదీ సారధ్యంలోనే దేశంలో సుస్థిరపాలన, సంక్షేమం

**చాగలమర్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీ నరేంద్రమోదీ సారధ్యంలో భారతదేశంలో సుస్థిరపాలన, సంక్షేమం ఉంటుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. గురువారం చాగలమర్రి లోని ఒక ప్రైవేటు పాఠశాలలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన తాలుకా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిరుచిమధు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ బడుగుబలహీనవర్గాలు, పేదల ప్రజల అభ్యున్నతికి అనేకసంక్షేమపథకాలు అందించారన్నారు. మధ్యతరగతి వారి వార్షిక ఆదాయం రూ.12లక్షలకు పెంచడంతో ప్రజలకు మోదీపై విశ్వాసం పెరిగిందన్నారు. దీంతో ఏ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించినా భారతీయజనతాపార్టీ అఖండ విజయం సాధిస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి అభివృద్ధికి సంబంధించి కేంద్రం అన్నివిధాలుగా సహకరించి వాటికి అయ్యే నిధులను విడుదల చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం, పరిశ్రమలు కుంటుపడి ఆగమ్యగోచర పరిస్థితి ఉండిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పరిశ్రమలు పారిశ్రామికవాడలు ఏర్పాటుతో పాటు నిరుద్యోగం రూపుమాపేందుకు నరేంద్రమోదీ కృషి చేస్తున్నారన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడ ప్రజలకు మూడుసార్లు వ్యాక్సిన్ ఉచితంగా అందజేయడంతో పాటు పేద ప్రజలకు ఉచితంగా బియ్యం అందించిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాలమేరకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటుచేసి మోదీ అందిస్తున్న సంక్షేమపథకాలు, పాలనను ప్రజలకు వివరించి భారతీయజనతాపార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు మండల కమిటీలు ఏర్పాటుచేస్తామన్నారు. రూ.5లక్షల ప్రమాదబీమా అమలుపరుస్తున్నారని తెలిపారు. ఇద్దరు ఎంపిలతో ప్రారంభమైన భారతీయజనతాపార్టీ నేడు దేశాన్ని పాలించే స్థాయికి ఎదిగిందన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన నిధులు కేంద్రానివే అని అన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజిలు పెన్షన్ల భాగస్వామ్యము, గృహాలతో పాటు కేంద్రం ప్రతి సంక్షేమం ప్రజలకు అందిస్తున్నదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి బిసి ఓసిలకు కిసాన్‌యోజన మోర్చను నియమిస్తామన్నారు. కులమతాలకు అతీతంగ సంక్షేమపథకాలను అందించడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారతమాతా జై అనే ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత నరేంద్రమోదీదే అన్నారు. కూటమి ప్రభుత్వం భాగస్వామ్యంలో ఏవైనా నామినేటెడ్ పదవులు ఉంటే సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఏకార్యకర్త, నాయకుడు ప్రభుత్వంలో ఉన్నామనే భావన కలుగకుండ కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవచేయాలని సూచించారు. స్వలాభాల కోసం నీతినియమాలను ఉల్లంఘిస్తే చర్యలుతీసుకుంటామన్నారు. నేటివరకు తాలుకా, మండల స్థాయి కార్యవర్గం లేకపోయిన జిల్లాలో 10లక్షల బిజెపి సభ్యత్వాలు చేయించామన్నారు. పార్టీలో అన్నికులాలకు సముచితస్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకులు శ్రమించాలని అభిరుచి మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు లింగన్న, శిరువెళ్ల మండల అధ్యక్షులు రాము, డా. మంజులరామక్రిష్ణ, రాష్ట్ర యువజనమోర్చ కార్యవర్గ సభ్యులు విజయకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీ సభ్యులుగా జెబి భీమన్న ఎన్నిక పట్ల హర్షం..!

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన జెబి భీమన్న ఏపియుడబ్ల్యుజె(ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ యూనియన్) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికవడం పట్ల పెద్దకడుబూరు మండల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం అభినందనలు తెలిపారు. కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన జర్నలిస్టు జెబి భీమన్నను రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, జిల్లా నాయకులు రాజు, శ్రీనివాసులు, కొండప్ప తదితరులు శాలువా కప్పి అభినందించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేయాలని ఏపియుడబ్ల్యుజె తాలుక ఉపాధ్యక్షులు పుల్లయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు బొగ్గుల సోమన్న, రామనన, నారాయణ, లింగమూర్తి, ఏలియాస్, రాజు తదితరులు కోరారు.

## 15న శ్రీశ్రీ గాయత్రి దేవి వార్షికోత్సవం

**-ధ్వజస్తంభ, అమరేశ్వర లింగ ప్రతిష్ట**

**ఆస్పరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శంకరబండ గ్రామ సమీపంలో ఉన్న రామతీర్థం క్షేత్రంలో శోభ మొదలైంది. స్వస్తిక్రోది నామ సంవత్సరం ఉత్తరామాయణము మాఘ మాసం తదియ 15వ తేదీ నుండి 17 వరకు బహుళ పంచమి వరకు వివిధ దైవ ప్రతిష్ట కార్య క్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. 22వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశ్రీ గాయత్రీ దేవి సన్నిధి యందు శ్రీగణపతి, ద్వాదశజ్యోతిర్లింగములు, అమరేశ్వర లింగము, మహానందుల ప్రతిష్ట, శ్రీఅభయాంజనేయస్వామిప్రతిష్ట, కలశ ప్రతిష్ట, గాయత్రి మాత సన్నిధి యందు ధ్వజప్రతిష్ట, హోమములు రథాంగ హోమలు నూతన రథోత్సవం నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు రూపమోహన్‌శర్మ, గ్రామ పెద్దలు తెలిపారు. 15న గంగపూజ, గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవచనం, అధివాసహోమము, మంగళహారతి తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం అంకురార్పణ, దీక్షా హోమము, సాంస్కృతిక కార్యక్రమాలు, 16న మైలమంత్ర జపము, రేద్ర, దుర్గ, పవమాన హోమాలు, 17న యంత్ర ప్రతిష్ట, విగ్రహా ప్రతిష్ట, పూర్ణాహుతి, పలు ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు.

## 15న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**నందికొట్కూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవెలప్మెంట్ ఆథారిటి ఆంధ్రప్రదేశ్ వరి ఉత్తర్వుల మేరకు ఈ నెల 15న నందికొట్కూరు పురపాలక సంఘం - పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించబడుతుందని పట్టణ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుత ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఆమె తెలిపారు.

## బిసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల వెల్లువ

**- రద్దీగా మారిన జిరాక్స్ సెంటర్లు**
**- గ్రామాల నుండి మండల కేంద్రానికి యువత పరుగులు**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



బిసి కార్పొరేషన్ రుణాలకు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ నాగరాజు స్వామి సమక్షంలో దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో ఆయా గ్రామాల నిరుద్యోగుల నుండి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. పెద్దకడుబూరు, మురవని, ఎమ్మిగనూరు (ఏడిబి) బ్యాంకులకు సంబంధించి మొత్తం 50యూనిట్లకు గాను రూ.90లక్షల నిధులు మంజూరు కాగా వాటి కోసం యువత భారీ స్థాయిలో దరఖాస్తులు చేసుకుంటుండడంతో పెద్దకడుబూరులో ఉన్న జిరాక్స్ సెంటర్లు రద్దీగా మారాయి. రుణాలను దక్కించుకునేందుకు ఒకపక్క దరఖాస్తు వేస్తూ మరోపక్క రాజకీయ నాయకుల ఇళ్ల చుట్టూ యువత ప్రదక్షిణలు చేస్తున్నారు. రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన సర్టిఫికేట్ల కోసం కూడా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ యువకులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రుణాలను దక్కించుకోవాలని గంపెడు ఆశలతో యువత దరఖాస్తు చేసుకోగా రాజకీయ నాయకులు చెప్పిన వారికే రుణాలు వస్తాయని మనం దరఖాస్తు చేసుకున్నా లాభం లేదని మరికొంతమంది యువత రుణాలకు దూరంగా ఉంటున్నారు. ఏదిఏమైనా బ్యాంకు అధికారులు అర్హులైన వారికి రుణాలు అందించాలని పలువురు కోరుతున్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నె 15వరకు ఉండడంతో ఇంకెన్ని దరఖాస్తులు వస్తాయో వేచిచూడాల్సి ఉంది.

## ఉన్నత విద్యను దూరం చేసే కామన్ పీజీ సెట్‌ను రద్దుచేయాలి

**-ఎస్‌ఎఫ్‌ఐ**

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః**




ఎన్నికల ముందు పీజీసెట్ నిర్వహణ గురించి ఇచ్చిన హామిని నిలబెట్టుకోకపోవడం హేయమైన చర్య అని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లాలు అన్నారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయ సమావేశంలో వారు మాట్లాడుతూ 2021 ముందు పీజీ సెట్‌ల నిర్వహణ ఏ యూనివర్శిటికి ఆ యూనివర్శిటి పీజీ ప్రవేశాలు నిర్వహించేవారు. 2021లో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020లో భాగంగా, కరోనా సాకుతో ఉమ్మడి పీజీ ప్రవేశాలకు, ఏపీ ఉన్నత విద్యామండలి అధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారు. ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం ద్వారా 2021 నుంచి 2024వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉనన్నటువంటి విద్యాలయాల్లో 30 నుండి 40 శాతం వరకు అడ్మిషన్లు లేక యూనివర్శిటి విలవిలాడిపోతున్నాయని వారు పేర్కొన్నారు. 2024 ఎన్నికల హామి సందర్భంగా అప్పటి టిడిపి నాయకులు నారా లోకేష్, ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి ఏ యూనివర్శిటికి ఆ యూనివర్శిటి ప్రవేశాలు పెట్టెవిధంగాచర్యలు తీసుకుంటామని అనాడు విద్యార్థులకు హామి ఇచ్చారు. ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నగర అధ్యక్షు కార్యదర్శులు అబుబక్కర్, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రావూస్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం..

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :**






భారతకోకిల సరోజినినాయుడు భారతీయ మహిళలందరికీ స్ఫూర్తిదాయకం.. ఎమ్మిగనూరు టౌన్ : పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మరియు మహిళా అధ్యాపకుల ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు శ్రీమతి సరోజినీ నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధురాలు, కవి, రాజకీయ, సామాజికవేత్త శ్రీమతి సరోజిని నాయుడి చిత్రపటానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, మహిళా అధ్యాపకులు మరియు ప్రోగ్రామ్ ఇన్చార్జి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సిఓఓ సుజనా రెడ్డి మాట్లాడుతూ శ్రీమతి సరోజిని నాయుడు చేసిన సామాజిక, రాజకీయ సేవలనుగుర్తించి ఈమె జన్మదినోత్సవాన్ని భారత ప్రభుత్వం జాతీయ మహిళా దినోత్సవం గా ఏర్పాటు చేసిందని విద్యార్థులకు గుర్తు చేశారు. శ్రీమతి సరోజినీ నాయుడు మన తెలుగు ప్రాంతంలోని హైదరాబాదులో 1879 ఫిబ్రవరి 13 వ తేదీన బెంగాలీ కుటుంబంలో జన్మించారు చిన్నప్పటినుండి స్వాతంత్ర బీజాలు నాటుకొని, చదువులోనూ చురుకైన బాలికగా 13వ ఏటనే రచయిత్రిగా మారి మరెన్నో రచనలు ఆనాటి సమాజానికి అందించింది, ఆనాటి నిజాం నవాబు ప్రోత్సాహంతో విదేశాల్లో చదువుకొని మహాత్మా గాంధీజీ పిలుపుమేరకు భారత స్వాతంత్ర ఉద్యమంలోకి 1915లో ప్రవేశించి తమ ఉపన్యాసాల ద్వారా భారతీయ ప్రజలందరినీ స్వాతంత్ర భావాలు రగిలించింది, ప్రత్యేకంగా స్త్రీలందరినీ స్వాతంత్ర ఉద్యమం వైపు మళ్ళించడంలో ఈమె పాత్ర అమోఘమైనదని ఈమె పద్యాలు రాగయుక్తంగా పాడడం ద్వారా ఖభారత కోకిలఖగా భారతీయుల చేత పిలవబడిందని కొనియాడారు. ఈమె గొప్ప సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారి ప్రోత్సాహంతో కులాంతర వివాహం ప్రోత్సహించడమే కాకుండా కులాంతర వివాహం చేసుకొని చరిత్రలో నిలిచింది, ప్రకృతి వైపరీత్యాల వల్ల మూసీ నది వరదలు సంభవించినప్పుడు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక వేతగా నిలిచింది. అంతేగాక మహిళా సాధికారత కోసం 1917లో ఖఉమెన్స్ ఇండియా అసోసియేషన్ సంస్థ ఖఅనిబిసెంట్ తో కలిసి స్థాపించి స్త్రీవిద్య కృషి కోసం, మహిళా ఓటు హక్కు కోసం, మహిళా రాజకీయ హక్కుల కోసం పోరాటం చేసిన దీరురాలని కావున భారతదేశంలోని ప్రతి మహిళకు ఈమె జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని విద్యార్థులకు తెలియజేశారు. నేటి సమాజంలోని రుగ్మతలైన లైంగిక వేధింపులు, గృహహింస, బాల్య వివాహాలు, వరకట్నదురాచారాలను రూపు మాపడానికి ప్రభుత్వాలు చట్టాలు కఠినతరం చేయాలని, సమాజంలో స్త్రీ పురుష సమానత్వం ఉన్నప్పుడే దేశాభివృద్ధి చెందుతుందని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కాబట్టి ప్రతి ఆడపిల్లను చదివించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ రకంగా దృష్టి సారించాలని హితువు పలికారు. తరువాత కళాశాల విద్యార్థులు ఆ మహానీయురాలిపై కవితలు, గేయాలు ఆలపించి ఆమె పట్ల ఉన్న దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కల్చరల్ ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్, స్క్రిప్ట్ రైటర్ పాల్ రాజ్, మహిళా అధ్యాపకులైన అన్నపూర్ణ, నందిని, శృతి ప్రియ సీనియర్ అద్యాపకులు గోరంట్ల, నూర్ భాషా, రామకృష్ణ, సంపత్, వ్యాయామద్యాపకులు ధనుంజయ గోవిందులతోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు డిజిటల్ ఫార్మర్ ఐడి కార్డులు

**- ప్రతి రైతుకు కార్డులు తప్పనిసరి : ఏఓ వరప్రసాద్**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ నందు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని దీని ద్వారా రైతులకు డిజిటల్ ఫార్మర్ ఐడి కార్డులను అందించడం జరుగుతుందని ప్రతి రైతుకు ఈ కార్డులు తప్పనిసరిగా పొందాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు. గురువారం కంబలదిన్నె గ్రామంలో డిజిటల్ కార్డులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో రైతుల గుర్తింపు కోసం ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు నమోదు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. డిజిటల్ ఐడి కార్డు ద్వారా రైతులకు ఇచ్చే గుర్తింపు నెంబర్ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల కొరకు ఈ ఐడి కార్డు నంబరు ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాలు కూడా ఈ కార్డు ద్వారా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఆయా రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి డిజిటల్ ఐడి కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డి పట్టా ఉన్న రైతులకు కూడా త్వరలోనే డిజిటల్ కార్డులు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వ్యవసాయ సహాయకురాలు రక్షిత, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః**



నగరంలో అవసరమైన చోట్ల మురుగుకాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కార్యాలయ మేనేజర్ ఎన్ చిన్నరాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఆయనను 29వ వార్డు వెంకటేశ్వరనగర్ వాసులు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కలిసి ఆంజనేయస్వామి గుడి వెళ్లె రహదారిలో మురుగుకాల్వలు లేక మురుగునీరు రహదారిపైకి వస్తుందని వారు మేనేజర్ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసరావు, స్థానికులు సులోచనమ్మ, పద్మ, జయలక్ష్మి, రాజు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల కార్యక్రమాల్లో అన్యమతస్థుల భాగస్వామ్యం సహించరాని విషయం

**కర్నూలు విద్య, ఫి బ్రవరి 13, ప్రభాతవార్తః**



ఆలయాల కార్యక్రమాల్లో అన్యమతస్థులను భాగస్వాములను చేయాలని చుస్తున్న వారేవరైనా సరే ఉపేక్షించేది లేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి అన్నారు. బుధవారం శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పవిత్ర శైవక్షేత్రమైన కాల్వబుగ్గలో కబడ్డీ, బండలాగుడు, గుండ్లు మోసే పోటీలు వంటి గ్రామీణ క్రీడలు జరగడం సర్వసాధారణం గెలుపొందిన విజేతలకు దేవాలయం, దాతల సహకారంతో బహుమతులు అందజేయడం రివాజు కానీ ఈసంవత్సరం గెలుపొందిన విజేతలకు అన్యమతస్థులతో బహుమతి ప్రధానం చేయడం తీవ్రమైన ఖండించదగ్గ విషయమన్నారు. ఈవిషయంపై దేవాదాయ ధర్మదాయశాఖ కమిషనర్ వెంటనే స్పందించి సదరు కార్యక్రమాన్ని రద్దుచేసి నూతనంగా స్థానికంగా ఉండే హిందూ బంధువులను భాగస్వాములుగా చేయాలని నూతన కరపత్రం వేసి ప్రచురించాలని లేనిపక్షంలో అశేష హిందూ సమాజంతో కలిసి సదరు కార్యక్రమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా బజరంగ్ దళ్ సురక్షా కన్వీనర్ శివ చామిరాజులు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**: కార్యదర్శులు దృష్టి సాధించాలి**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :**



వేసవి ప్రారంభమైందని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సమస్య రాకుండా కార్యదర్శులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అల్లా బకాష్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో, విలేకరుల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించాలని కోరారు. మండలం ఆస్పరషన్ బ్లాక్ కింద ఎంపిక చేయబడింది అన్నారు. త్రాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలను గ్రామాలను గుర్తించి పరిష్కారం ఏర్పాటు చేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేయాలన్నారు.

## వలసలు నివారించడమే ప్రభుత్వ ధ్యేయం

**: ప్రతి కూలికి ఉపాధి పని కల్పించాలి**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :**



వలసలు నివారించడమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని ఎంపీడీవో అల్లా బకాష్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ఉపాధి హామీ ఎపిఓ జుబేర్ అహ్మద్, సూపరింటెంట్ శ్రీనివాసులు, ఇన్చార్జి యూ ఓ పి ఆర్ డి బాలన్న, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి అధికారులు కూలీల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించి పనులు కల్పించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతికూలికి పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాల్లో వలసలు వెళ్లకుండా ప్రతికూలికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని కల్పించాలన్నారు. అలాగే పని చేసిన కూలీలకు వెంట వెంటనే డబ్బులు కూడా చెల్లించాలి అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పని ప్రదేశంలో ఉంటూ పనులు చేయించాలన్నారు. అవకతవకలకు తావు లేకుండా పనులు కల్పించాలన్నారు. అలాగే నిబంధన ప్రకారం సదుపాయాలను కూడా కల్పించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## చిప్పగిరి కార్యదర్శిగా ఎస్ ప్రమీల బాధ్యతలు

**చిప్పగిరి, ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి గా ఎస్ ప్రమీల గురువారం బాధ్యతలను స్వీకరించింది. ఈ సందర్భంగా కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ, పై అధికారులు తనపై నమ్మకంతో చిప్పగిరి కార్యదర్శిగా కేటాయించారని దీంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో విధులు నిర్వహించి అందుబాటులో ఉండి ప్రజలకు ప్రభుత్వ సేవలు చేస్తానన్నారు. పై అధికారుల సహకారంతో విధులు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పింఛన్లు, గ్రామంలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధం, వివిధ అభివృద్ధి పనులపై తక్షణమే దృష్టిసాదిస్తున్నట్లు తెలిపారు. చిప్పగిరి సచివాలయ సిబ్బందిని కలుపుకుని అభివృద్ధి బాటలో పంచాయతీని ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రతి ఒక్కరూ తనకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమయపాలన పాటించి అందుబాటులో ఉంటూ, విధులు నిర్వహిస్తామన్నారు.

## కాంప్లెక్స్ సమావేశాలను అడ్డుకుంటాం...

**హోళగుంద ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :** హోళగుంద మండల పరిధిలోని ఇంగలదహాల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇంగలదహాల్, ఎం.డి.హళ్లి. పెద్దగోనెహాల్ సర్పంచ్ లు పాఠశాల విద్యాకమిటి చర్మన్ లు గ్రామ పెద్దలు యూత్ అసోసియేషన్ సభ్యులు తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మా గ్రామ పాఠశాల కాంప్లెక్స్ ను యథావిధిగా కొనసాగించాలని అధికారులు అందరిని అన్ని విధాలుగా కోరిన పట్టించుకోకుండా శనివారం రోజున పాత మరియు నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాలల సమావేశాలను నిర్వహిస్తున్నారు. మా యొక్క అభ్యంతరాలను పట్టించుకోకుండా ఎంఈఓ మరియు ఉన్నత అధికారుల నిర్లక్ష్యంను నిరసిస్తూ శనివారం రోజు హోలగుంద మండలంలో జరిగే కాంప్లెక్స్ సమావేశాలను అడ్డుకుంటాం ఉపాధ్యాయులను వెళ్ళనివ్వకుండా అడ్డుకుని తీరుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల సర్పంచ్ లు ప్రమీదవతమ్మ, సుధాకర్, వెంకటరామిరెడ్డి విద్యా కమిటీ చైర్మన్ లు ఊరుకుంద, కొండయ్య, సునీత యూత్ సభ్యులు శేఖర్, బోడి, రఫీ, రాజు, మహనంది పాల్గొన్నారు.

## పడమర ప్రాతకోట పశువైద్యశాలను సందర్శించిన నంద్యాల ఉపసంచాలకులు

**పగిడ్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట పశువైద్యశాలను నంద్యాల పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఉపసంచాలకులు శ్రీనివాసరావు 21వ పశుగణన కార్యక్రమాన్ని ఈనెలాఖరునాటికి వందశాతం పూర్తిచేయాలనీ పశువైద్యాధికారి డాక్టర్ మండ్ల సుమన్ సూచించారు. ఆవులు, గేదెలు, జీవాలు, కోళ్ళలో హెల్త్ కేలండర్ అనుసరించి నిర్ణీతకాలంలోటీకాలు వేసి అన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. పెయ్యదూడల ఉత్పత్తి పథకం గురించి ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం ద్వారా 90శాతం కచ్చితత్వంతో పెయ్యదూడలు పుట్టిచావడం పాడిరైతులు ఒక పశువుకి రూ. 500లు చెల్లించి నమోదు చేసుకోవాలనీ పశుపోషకులకు అవగాహన కల్పించారు. పాడి రైతులు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం దారులు పశుబీమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. పేద పాడిరైతులకు ఉపాధి పథకంలో భాగంగా పశుగ్రాసం పెంచుకునేందుకు అవకాశం కలదనీ, ఎస్సీఎస్టీ సన్నకారు రైతుల పొలాల్లో ఒక్కొక్క రైతు 10సెంట్ల నుండి 50సెట్ల లో పశుగ్రాసం అభివృద్ధి చేసుకోవచ్చాన్నారు. మినీగోకులం షెడ్లను సందర్శించి సకాలంలో నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసుకోవాలనీ సూచించారు. పెయ్యదూడలలో బ్రూసెల్లోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ సూచించారు. పూర్తి సమాచారం నిమిత్తం పశువైద్యాధికారి డాక్టర్ సుమన్‌ని సంప్రదించవలసిందిగా ఉపసంచాలకులు కోరారు. అనతరం పగిడ్యాల, ముచ్చుమర్రి, పశువైద్యశాలలను అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అసుపత్రులలో సమయపాలన పాటించి విదుల్లో అలసత్వం వహించొద్దని ఉపసంచాలకులు శ్రీనివాసరావు సిబ్బందిని ఆదేశించారు.

## పిల్లలను బాగా చదివించి ప్రయోజకుల్ని చేయండి

**- ఫస్ట్ అడిషనల్ జడ్జి ఎం.ఎల్.సాయిసుభాష్**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త;**

కార్మికులు వారి పిల్లలను బాగా చదివించి ప్రయోజకుల్ని చేయాలని ఆదోని ఫస్ట్ అడిషనల్ జడ్జి ఎం.ఎల్.సాయిసుభాష్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో కార్మికులతో వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా మండల న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఎం.ఎల్.సాయిసుభాష్ మాట్లాడుతూ పిల్లలను పనులకు పంపకుండా బాగా చదివిస్తే జీవితంలో స్థిర పడతారన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. పిల్లలను కార్మికులుగా మార్చవద్దని, పాఠశాలలకు పంపాలన్నారు. అలాగే కార్మిక చట్టాల గురించి, ఉచిత న్యాయ సహాయం గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరాముడు, లేబర్‌శాఖ సిబ్బంది, న్యాయవాదులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి లక్ష్యం సాధిస్తారు



**వెలుగోడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టపడి చదివితే లక్ష్యం సాధిస్తారని జిల్లా ఫారెస్టు అధికారిని నాగమహేశ్వరీ అన్నారు. గురువారం మండలంలోని వేల్పనూరు గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆమె తనిఖీచేశారు. ఈసందర్భంగా పదవతరగతి రాస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్, పెన్నులను ఆమె పంపిణి చేశారు. ఈసందర్భంగా ఫారెస్టు అధికారిని మాట్లాడుతూ పరీక్షలకు సమయం తక్కువగా ఉంది, ఏ సబ్జెక్టు ఎలా చదవాలి, ఏవిధంగా సమాధానాలు రాయాలి విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అందరు ప్రధమస్థాయిలో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు, చదువుచెప్పిన గురువులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఈమె వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూధన్‌రెడ్డి, సీనియర్ సహాయకులు నాగన్న, హాస్టల్ వార్డన్ రాజు, పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీలో.. రగులుతున్న కౌన్సిలర్లు.. అంతర్గత రాజకీయాలు..!

**: బెడిసికొట్టినా.. మారని తీరు..! తల పట్టుకున్న వైసిపి అధిష్టానం..**
**: పార్టీ క్యాడర్‌ను కోల్పోతున్న వైసిపి కౌన్సిలర్లు**
**: ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ పీఠంపై సర్దుమనగని సంతకాల సేకరణ**
**: పార్టీ పెద్దలు ఆత్మకూరు పురపాలక కౌన్సిలర్ల రాజకీయంపై మౌనం?**



**ఆత్మకూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పోరేషన్లు, మున్సిపాలిటిలు పురపాలక సంఘాలలో ఉన్న చైర్మన్‌లు, కౌన్సిలరులందరిని కూటమి వైపు మళ్లీంచుకోవడం అందరికి తెలసిన విషయమే. అయితే శ్రీశైలం నియోజక వర్గంలో వైసిపి పార్టీలోనే కౌన్సిలరుల రాజకీయం పార్టీ ఆదిష్టానం పెద్దలకే తలపట్టుకునే విదంగా కౌన్సిలర్లు వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. ఆ పార్టీలో ఎవరికి వారే రాజకీయాలు కొనసాగించడంతో మరింత పార్టీ క్యాడర్‌ను కోల్పోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ పీఠంపై నేటికి కౌన్సిలర్ల రాజకీయం సర్దుమనుగలేదని చెప్పవచ్చు. ఒకవైపు సంతకాల సేకరణ చేపడుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష వైసిపి పార్టీలోనే మూడు వర్గాలుగా పార్టీ క్యాడర్‌ను కోల్పోయే విదంగా రాజకీయాలు వ్యవహరిస్తున్న తీరుపై పలువురు రాజకీయా మేదావులు, విశ్లేషకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటివల జరిగిన వైసిపి కౌన్సిలర్ల రాజకీయాలలో మాజీ ప్రజాప్రతినిధి దగ్గరకు వెళ్లిన విషయం అందరికి తెలసిందే. పార్టీ ఆదిష్టానం నిర్ణయం చెప్పేంత వరకు నేను ఏమి చేయలేనని చెప్పడంతో ఆ రాజకీయం కాస్తా బెడిసికొట్టిన కౌన్సిలర్లుకు మళ్లి తీరిగి అంతర్గత రాజకీయాలు కొనసాగిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, మాజీ వైసిపి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని తెలంగాణ రాష్ట్రంలోని హైద్రబాద్ మహానగరంలో మార్యదపూర్వకంగా వెళ్లి కలిశారు. అయితే కౌన్సిలర్లు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో కౌన్సిలరులలో నేటికి క్యాడర్ లేని రాజకీయాలు చేస్తున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. పార్టీలో అందరు కలసికట్టుగా రాజకీయాలు చేసి ఉంటే నేడు పార్టీ క్యాడర్ కోల్పోయే వారు కాదని మేదావులు అంచనాలు వేస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి పార్టీలో జరుగుతున్న కౌన్సిలర్ల అంతర్గత రాజకీయాలపై జిల్లా, నియోజకవర్గ ఆ పార్టీ పెద్దలు ఎందుకు మౌనం వహిస్తున్నారనే విషయంపై అంతు చిక్కడం లేదు. సమన్వయంతో కలసి ఏకదాటిగా రాజకీయాలు చేసిన కౌన్సిలర్లు ఎవరికి వారే యమున తీరు అనే చందంగా రాజకీయాలు కొనసాగించడంతో వైసిపి పట్టు కోల్పోవడం కాయమంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

# భార్యను చంపిన కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగారం

**- తీర్పునిచ్చిన 2వ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త;** భార్యను గొడ్డలితో నరికి చంపిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు ఆదోని జిల్లా 2వ అదనపు జడ్జి పి.జె.సుధ తీర్పు వెలువరించారు. పెద్దకడబూరు పోలీస్‌స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ తెలిపిన వివరాల మేరకు.... మండలంలోని గంగులపాడు గ్రామానికి చెందిన కురువ నాగేష్‌కు కోసిగి మండలం సజ్జలగుడ్డం గ్రామానికి చెందిన విజయలక్ష్మితో 15 సంవత్సరాల క్రితం వివాహమయ్యింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు. పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడారు. గత యేడాది 2024 ఫిబ్రవరి 20వ తేదీన అర్ధరాత్రి భార్యతో గొడవపడి తాగిన మైకంలో గొడ్డలితో భర్త నగేష్ నరికి చంపినట్లు వెల్లడించారు. నిందితుడు నాగేష్ ఎలాంటి పని చేయకుండా తాగుడుకు బానిసై నిత్యం భార్యతో గొడవలు పడుతూ ఉండేవాడని తెలిపారు. మృతురాలు విజయలక్ష్మి తండ్రి యల్లప్ప ఫిర్యాదు మేరకు పెద్దకడబూరు పోలీసులు కేసు నమోదు చేశరన్నారు. కోసిగి సీఐ ప్రసాద్ కేసు దర్యాప్తు చేసి వివరాలు కోర్టుకు సమర్పించారన్నారు. పీపీ మోతీలాల్, అడ్వకేట్ శ్రీనివాసులు మధ్య వాదోపవాదనలు జరిగాయన్నారు. నేరం రుజువైనందున నిందితుడికి రూ.1500 జరిమానాతో పాటు జీవిత ఖైదును విధించారన్నారు. జీవిత ఖైదు పడిన నగేష్‌ను కోర్టు ఏఎస్ఐ నరసింహులు తదితరులు జైలుకు తరలించారు.

# మంత్రి బిసితో.. కోట్ల దంపతుల మీట్



**డోన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** డోన్ వచ్చిన రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డితో కోట్ల దంపతులు గురువారం సమావేశమయ్యారు. అతిథిగృహంలో మంత్రిని ఎంఎల్ఏ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితోపాటు సతీమణి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మలు కలిసి పలు అంశాలపై చర్చించారు. పార్టీ తాజా పరిస్థితులతోపాటు నియోజకవర్గ అభివృద్ధిపై నంద్యాల జిల్లా సాగునీటి సమస్యలపై చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు సీమ సుదాకర్‌రెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, చాటకొండ ఓంప్రకాష్, గార్లదిన్నె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** నగరంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలు పేర్కొన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 19వ వార్డులోని గౌతమి నగర్‌లో రూ.24 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ జి రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ సురేష్, ఏఈ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# రావూస్ జేఈఈ ర్యాంకర్లను అభినందించిన మంత్రి ఫరూక్



**నంద్యాల టెక్కె, 13 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ఎన్‌టీఏ ప్రకటించిన జేఈఈ ఫలితాల్లో చక్కటి ప్రతిభ చూపి అద్భుత పర్సంటేల్ సాధించిన రావూస్ కళాశాల విద్యార్థులను రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్ గురువారం అభినందించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జేఈఈ ఫలితాల్లో రావూస్ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందనీయమని ఇందుకు కృషి చేసిన కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందిస్తున్నానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎ.మోనీచంద్ర, ప్రిన్సిపాల్ రొద్ద సుంకయ్య, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యాగంటి ఆలయం దర్శించుకున్న.. బీసీ మనోహర్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తనయుడు బీసీ మనోహర్‌రెడ్డి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను గురువారం దర్శించుకున్నారు. ముందుగా బీసీ మనోహర్‌రెడ్డి ఆలయానికి చేరుకోగానే యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డితోపాటు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన శ్రీస్వామి అమ్మవార్లకు బీసీ మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం ఆలయం ఎదురుగా ఉన్న నందిమండపంలో బీసీ మనోహర్‌రెడ్డిని బండి మౌలీశ్వరరెడ్డి పూలమాలలు, శాలువతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.చంద్రుడు, ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి సన్నిధిలో పట్టు వస్త్రాలను సమర్పించిన కోట్ల హర్ష

**కోడుమూరు,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా స్థానిక వైసీపీ నాయకులు లింగమయ్య ఇంటి వద్ద నుంచి అమ్మవారి సన్నిధికి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వైసీపీ శ్రేణులు తరలొచ్చారు. అమ్మవారి సన్నిధి వరకు డప్పువాయిదాయలతో,మేళతాళాలతో అడుగడుగునా బాణ సంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ప్రదర్శనలో కోట్ల హర్ష నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం అమ్మవారి సన్నిధికి వచ్చిన అట్టకార దైవాచార సంఘం సభ్యులు కోట్ల హర్షకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక



పూజలు గావించారు. ఆ తరువాత అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్‌నాయుడు,వైసీపీ నాయకులు బి.క్రిష్ణారెడ్డి,జీతూరి ప్రవీణ కుమార్, రవికుమార్‌రెడ్డి,కురువ మాదులు,బోయ హనుమంతు, శివరాముడు,లింగన్న,రాఘవేంద్ర,లింగమూర్తి,జగదీష్, విష్ణుదాసు,కట్టెలశ్రీను,కరెంట్ మల్లారెడ్డి,క్రిష్ణాపురం శ్రీనివాసరెడ్డి,వర్కూరు దుబ్బన్న,శిరిగిరిమద్ది, ప్రసాదరెడ్డి, రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీమంత్రి కేఈ ప్రభాకర్



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని మాజీ మంత్రివర్యులు కేఈ ప్రభాకర్ గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .... అనంతరం పలు అభివృద్ధి పనులపై , కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ పథకాలపై వారు చర్చించడం జరిగింది

# వైభవంగా శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాల రథోత్సవ వేడుకలు



**కోడుమూరు,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి తిరుణాల ఉత్సవాలల్లో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన అమ్మవారి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ వేడుకలను చూసేందుకు పట్టణ ప్రజలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలొచ్చారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్త జనమంతా అమ్మవారి సన్నిధికి చేరి భక్తి శ్రద్ధలతో పూజలుగావించారు. అనంతరం జరిగిన అమ్మవారి రథోత్సవ వేడుకలను కన్నుల్లారా వీక్షించారు. ఈ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్ రాం దంపతులు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ అభివృద్ధికి పరిశ్రమలు అవసరమని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఆళ్లగడ్డకు పరిశ్రమలు రావడానికి, ఆళ్లగడ్డ అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని తెలిపారు. అలాగే భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిలతో తనకున్న అనుబంధాన్ని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దంపతులతో ఆయన పంచుకున్నారు.

# మరిచిపోలేని మంచి జ్ఞాపకం...నాన్న

**: తండ్రి జ్ఞాపకార్థం కొడుకుల సేవా కార్యక్రమం**
**: సిద్దనగట్టులో ముడియాల సోదరుల వితరణ**
**: ప్రతిఏటా సొంత ఊరికోసం మంచి కార్యక్రమాలు**



**డోన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** జీవితంలో వివిద రంగాల్లో వివిద ప్రాంతాల్లో స్థిరపడ్డప్పటికి జన్మనిచ్చిన తండ్రికోసం కుటుంబ సభ్యులంతా ఒక్కటి కావడం సర్వసాధారణం. అయితే ప్రతి ఏటా తండ్రి జ్ఞాపకార్థం ఒక్కటి కావడంతోపాటు జన్మనిచ్చిన సొంత ఊరికి ఎంతో కొంత సాయాన్ని ప్రతి ఏటా అందిస్తూ జన్మనిచ్చిన తండ్రికి నిజమైన అంజలి ఘటించే ఆ కుమారుల పుట్టినిల్లే సిద్దనగట్టు. ప్యాపిలి మండలంలోని కుగ్రామమైన సిద్దనగట్టులో ముడియాల నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఎంఎన్ఆర్ రూరల్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ డెవలెప్మంట్ సొసైటీని ప్రారంభించారు ఆయన సంతానమైన నలుగురు కుమారులు. వారంతాకూడా కర్నూలు, అనంతపూర్, డోన్ ప్రాంతాల్లో వివిద రంగాల్లో ఎంతో ఉన్నతస్థానంలో ఆర్థికంగా స్థిరపడిపోయారు. నాన్న జ్ఞాపకం కోసం ప్రతిఏటా చేసే కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాదికూడా సేవాకార్యక్రమాన్ని గురువారం సిద్దనగట్టులో పెద్దఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా కర్నూలుకుచెందిన ప్రముఖ న్యాయవాది ఎంఎల్ శ్రీనివాసరెడ్డి, డోన్‌కు చెందిన సీనియర్ అడ్వకేట్ నాగభూషణంరెడ్డిలు మాట్లాడుతూ సొంతూరికి సాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిద్దనగట్టులో వీరి ప్రధాన భూమికతో నిర్మించిన శ్రీ రాములదేవాల యానికి ఎంతో విలువైన వంటసామగ్రిని అందజేసారు. గ్రామంలో జరిగే శుభకార్యాలన్నింటికి ఈ వస్తువులు ఉపయోగపడేలా వారు ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిదంగా గ్రామానికి చెందిన శేఖర్,ఉమాదేవి దంపతుల కుమార్తెకు ల్యాప్‌ట్యాప్ కొనుగోలు కోసం అవసరమైన రూ.10వేలను వారు అందజేసారు. అంతేగాకుండా సిద్దనగట్టు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా రెడ్డి సోదరులైన శ్రీనివాసరెడ్డి, డోన్‌కు చెందిన డాక్టర్ బాలచంద్రారెడ్డి, న్యాయవాది నాగభూషణంరెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలు ఎంతవరకు చదివితే అందవరకు తమవంతు ప్రోత్సాహకాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. సిద్దనగట్టులో పుట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జన్మనిచ్చిన ఊరిని అభివృద్ధి చేయడానికి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తామెప్పుటూ ముందుంటామని ప్రజలకు మాటిచ్చారు. ఈ సందర్భంగా నాన్న కోసం ఏటా నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలపట్ల రెడ్డిసోదరులను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ అనితారెడ్డి, హనుమంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటిసి శైలజారెడ్డి, శారద, సత్యమ్మ, గ్రామస్థులు సూర్యప్రకాష్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, హరిచంద్ర అచ్చయ్య, నీలకంఠరాజు, ఉపాధ్యాయులు ప్రసాద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో వాసవి మాత ఆత్మార్పణ కార్యక్రమం..



**మిడుతూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అమెరికా దేశంలో రిచ్మండ్ లోని వర్జీనియా లో ఇటీవల శ్రీ వాసవి మాత కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిడుతూరుకు చెందిన కామేశ్వరి, పవన్ కుమార్, గణేష్ కుమారులు ఆ దేశంలో అమ్మవారికి విశేషాలంకరణ చేసి, సాంప్రదాయ బద్ధంగా పూజలు చేసి భక్తిశ్రద్ధలతో ఆత్మ కార్యక్రమం చేపట్టారు. దేశం కానీ దేశంలో మన తెలుగువారు సాంప్రదాయాన్ని విడవకుండా అమ్మవారి ఆత్మ కార్యక్రమం చేపట్టడం ఎంతో హర్షించదగ్గ పరిణామం.

# రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుంది

**: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమ అన్యాయం**
**: ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపించారు . గురువారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ,. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. పోలీసులు ఇబ్బంది పెట్టి తనతో కేసు పెట్టించారని చెప్పి సత్యవర్ధన్ కేసు వాపస్ తీసుకున్నాడు. దీన్ని ప్రిస్టేజ్ గా తీసుకుని కావాలనే కిడ్నాప్ అంటూ తప్పుడు కేసులు పెట్టి వంశీని అరెస్ట్ చేశారుఅన్నారు. చట్టానికి వ్యతిరేకంగా మా నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అందరికీ చట్టపరంగానే సమాధానం చెబుతాం. తప్పుడు కేసులను కోర్టులు కూడా గ్రహించి న్యాయం చేయాలి. అనికోరారు.వల్లభనేని వంశీ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం అని ఆందోళన వ్యక్తం చేశారు.గత కొన్ని నెలలుగా వైయస్ఆర్ సీపీ నాయకులను, కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధిస్తోంది కూటమి ప్రభుత్వం.ఇప్పుడు అధికారం మీ దేహో. రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం వస్తుంది .మీరు తెగించిన దానికన్నా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారన్నారు.వల్లభనేని వంశీని అక్రమ కేసుల్లో అన్యాయంగా అరెస్టు చేస్తోంది కూటమి ప్రభుత్వం అని ప్రజాస్వామ్యంలో ప్రజలు చూస్తున్నారని రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. అక్రమ అరెస్టుకు నిరసనగా వైసిపి పోరాటం చేస్తుందన్నారు.

# కసాయి తల్లిదండ్రులు



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి, 13, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు టౌన్ సోగనూరు రోడ్డు శాంతినగర్ లో అప్పుడే పుట్టిన గుర్తు తెలియని ఆడ శిశువును డ్రైనేజీ కాలువలో పడవేసి హత్య చేసిన కసాయి తల్లిదండ్రులు ఈరోజు ఉదయం ఇంటి పక్కన వాళ్ళు శాంతినగర్ కాలనీవాసులు పట్టణ సిఐ శ్రీనివాసులు టౌన్ ఎస్ఐ నాయక్ పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమం వ్యవస్థాపకులు సింగనేడు ప్రతిభ భారతి నరసన్న తెలుగుదేశం పార్టీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ శాలెం గారికి సమాచారం అందించగా హుటాహుటిన వారు అక్కడకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకుని శవ పరీక్ష నిమిత్తం టౌన్ సీఐ ఎస్ఐ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించారు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మండల అధ్యక్షులు అబ్రహం జిల్లా అధ్యక్షులు సాతర్ల ప్రసాదు బాడీ ఫ్రీజర్ లో బేబీ శవాన్ని భద్రపరచి శవ పరీక్ష అనంతరం రేపు అంత్యక్రియలు జరుగుతాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ పోలీసులు మురళి వై రంగన్న మున్సిపల్ సిబ్బంది పూలే అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు యువరాజు అంగన్వాడీ ఆయాలు ఏ యన్ యం వర్కర్స్ ప్రజలు పెద్ద ఎత్తున చూసి చలించిపోయారు తదితరులు పాల్గొన్నారు

# జెఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన న్యూక్లియస్ విద్యార్థులు



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** జెఈఈ మెయిన్స్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీదర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ వాసుదేవరెడ్డి అభినందించారు. గురువారం వారు మాట్లాడుతూ ఉత్తమ విద్య కోసం ఇక నుండి విద్యార్థుల తల్లి దండ్రులు వ్యయప్రయాసాలకోర్చి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు న్యూక్లియస్ విద్యార్థులు ఇంటర్మీడియేట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. నంద్యాల న్యూక్లియస్ అకాడమి ద్వారా సీనియర్ ఎన్ఈఈటి, జెఈఈ ఫ్యాకల్టీని ఏర్పాటు చేసి ఉత్తమ శిక్షణను అంద జేస్తున్నామన్నారు. విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం అత్యుత్తమ జాతీయస్థాయి ర్యాంకులను సాధిస్తున్న న్యూక్లియస్‌కు సాంప్రదాయంగా మారిందన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న విద్యాసంస్థల్లో అధిక ఫీజు చెల్లించి చేరుతున్నారని మన ప్రాంతంలో మిగిలిన కొద్ది మంది విద్యార్థులతోనే ఆశ్చర్యపోయే అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. కళాశాల తరుపున విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.